# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 25 ఫిబ్రవరి 2025

సంపుటి: 14, సంచిక: 325 పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## అసెంబ్లీకి జగన్ హాజరైనా...
## గైర్హాజరు కిందే లెక్క

గవర్నర్ ప్రసంగం సెషన్ డే కాదని ప్రకటన



2



## ప్రతిపక్ష హెూదా... ప్రజలు ఇస్తేనే వస్తుంది

జగన్ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్

2

# అలాగ వచ్చి.. ఇలాగ వెళ్లి... ప్రతిపక్షాన్ని గుర్తించండని నినాదాలు

**గవర్నర్ ప్రభుత్వానికే కాదు.. ప్రతిపక్షానికి కూడా అండగా నిలబడాలని డిమాండ్**

**ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు**

**తొలిరోజు ఉభయసభల్లో గవర్నర్ ప్రసంగం**

**అమరావతి ఫిబ్రవరి 24(నిఘా న్యూస్)** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే జగన్ సహా వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభకు హాజరయ్యారు. వీరంతా గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగులుతూ నినాదాలు చేశారు. ఐదు నిముషాలు నినాదాలు చేసిన అనంతరం వైఎస్ జగన్ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆయన వెంట వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లిపోయారు. గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే వారు నిష్క్రమించారు. గవర్నర్ ప్రసంగానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు అడ్డు తగులుతూ నినాదాలు చేశారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. ప్రతిపక్షాన్ని గుర్తించండి' అంటూ నినాదాలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై గవర్నర్ మాట్లాడారు. ప్రజల గొంతు వినాలంటే ప్రతిపక్షం హెూదా

..మిగతా 2లో



## ఐటీ నుండి ఏఐ దిశగా రాష్ట్రం పయనం

6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన ప్రభుత్వం

గత ఐదేళ్ల పాలనలో అన్నీ అధ్వాన్న పరిస్థితులు

రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశాం

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలువరించాం

బడ్జెట్ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం

2

## తెలంగాణ అభివృద్ధికి...
# కిషన్ రెడ్డి అడ్డుపుల్ల

**తనకు సన్నిహితులైన కేంద్రమంత్రులే స్వయంగా చెప్పారు: రేవంత్ రెడ్డి**



- ఫోన్ టాపింగ్ కేసులో కేంద్రం సహకరిస్తే కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు అరెస్టు ఖాయం
- బీఆర్ఎస్‌తో దోస్తీ వల్లే బీఆర్ఎస్ నేతలను కాపాడుతున్న కేంద్రం
- కేటీఆర్ అరెస్టునూ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి
- ఫోన్ టాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిని రానివ్వని కేంద్ర మంత్రి
- మూసీ సుందరీకరణ మెట్రో విస్తరణకు నిధులు రానివ్వడం లేదు
- నిధులు మంజూరు అయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని అక్కసు
- హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి అస్సలు ఇష్టం ఉండదు
- నిజామాబాద్ ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ఫిబ్రవరి 24(నిఘా న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్టును అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బీఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ

..మిగతా 2లో



## రేవంత్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగుల
# మానసిక క్షోభ

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం**

**14 నెలల కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ**

**హైదరాబాద్ ఫిబ్రవరి 24(నిఘా న్యూస్)** రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంత వరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశ పూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని,

..మిగతా 2లో

## రాష్ట్రంలో అమెజాన్ రూ.1600 కోట్లు పెట్టుబడులు

**న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం**

**బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు**




**హైదరాబాద్ ఫిబ్రవరి 24(నిఘా న్యూస్)** అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ అమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు. 2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా 200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. అమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్‌తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుందని పేర్కొన్నారు.

# సొరంగంలోనికి ఆక్వా ఐ పరికరాన్ని పంపించిన నేవీ

**ప్రమాదకరమైన రాట్ హెూల్ మైనింగ్‌కు ప్రభుత్వం అనుమతి**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

**పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా**



**నాగర్ కర్నూలు ఫిబ్రవరి 24(నిఘా న్యూస్)** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట

..మిగతా 2లో




## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు

మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ..


మార్చి 20న పోలింగ్ ఓట్ల లెక్కింపు

2

## ఇరురాష్ట్రాల సీఈలు తేల్చుకోవాలి

నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం




2



## 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్)** ఎంతగానో ఎదురు చూస్తున్న సమయం రైతులకు రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం

..మిగతా 2లో



## కేసీఆర్ పిటిషన్.. మేడిగడ్డ అంశంపై తీర్పు రిజర్వు

**నిజామాబాద్ ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పును

..మిగతా 2లో

# ఐటీ నుండి ఏఐ దిశగా రాష్ట్రం పయనం

అమరావతి ఫిబ్రవరి 24(నిఘా న్యూస్) సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఏపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. 'పెన్షన్లు రూ. 4 వేలకు పెంచాం. ఏడాదికి రూ. 3 సిలిండర్లు ఫ్రీగా ఇస్తున్నాం. పోలవరంను%ఇ% పట్టాలెక్కించాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగింది. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం' అని గవర్నర్ తెలిపారు. సోమవారం ఉదయం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలనుఉద్దేశించి గవర్నర్ జస్టిస్ నజీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరిస్తున్నామన్నారు. విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించమని గవర్నర్ అన్నారు. 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు సమకూరేలా చూస్తామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహిస్తున్నాం. పీఎం సూర్య ఘర్ యోజన కింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే ప్రారంభ మయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై నిరసనలకు దిగారు వైసీపీ సభ్యులు. తమకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ అధినేత జగన్ సహా అందరూ గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలిపారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం సభ్యులంతా వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష అని తెలిపారు. గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు.



## అలాగ వచ్చి.. ఇలాగ వెళ్లి... ప్రతిపక్షాన్ని గుర్తించండని నినాదాలు

**మొదటి పేజీ తరువాయి...**

ఇవాలంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాల మధ్య గవర్నర్ ప్రసంగం కొనసాగించారు. స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. జగన్ తన సీట్‌లోనే కూర్చొని చూస్తున్నారు. సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేసారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జగన్ పక్క పక్కనే కూర్చొని చూస్తున్నారు. కొద్దిసేపు నినాదాలు చేసి సభ నుంచి వైఎస్సార్‌సీపీ ఎంఎల్‌ఏలు వెళ్లిపోయారు. అసెంబ్లీ బయట వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వానికి చిన్న చూపని, ప్రతిపక్ష హోదా కల్పించాలని మొదటి నుంచి కోరుతున్నామని అన్నారు. ప్రతిపక్షం అంటే ప్రజా పక్షం అని గుర్తుంచుకోవాలన్నారు. రైతుల సమస్యలపై గొంతూ విప్పాలంటే మాకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. రైతు సమస్యలపైగవర్నర్ ప్రభుత్వానికే కాదు.. ప్రతిపక్షానికి కూడా అండగా నిలబడాలని పోరాడుతుంటే కేసులు పెడుతున్నారని బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో ఉన్నవి రెండే పక్షాలు ఉన్నపుడు.. వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలని బొత్స సత్యనారనాయణ అన్నారు. ప్రజల సమస్యలపై గొంతెత్తాలంటే ప్రతిపక్ష హోదా ఉండాలన్నారు. గవర్నర్ ప్రభుత్వానికే కాదు.. ప్రతిపక్షానికి కూడా అండగా నిలబడాలని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. అధికార పక్షానికి 11మందిని ఎదుర్కొనే సత్తా లేదా అని ప్రశ్నించారు.

## 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల

**మొదటి పేజీ తరువాయి...**

కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం నిధులను మంజూరు చేశారు. ఈ పథకం కింద 19వ విడత పీఎం కిసాన్ నిధులను మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద రైతులు ఏడాదికి రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. ఈ మొత్తం ఒకేసారి కాకుండా మూడు సామాన వాయిదాలలో రూ.2000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది కేంద్రం. ఈ పీఎం కిసాన్ 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46లక్షల కోట్లు అందజేసింది.

## తెలంగాణ అభివృద్ధికి... కిషన్ రెడ్డి అడ్డుపుల్ల

**మొదటి పేజీ తరువాయి...**

విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను విస్తరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడక తప్పలేదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది.నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ముందుకు వెళ్లకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదంటూనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం రాకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు రేవంత్. యూపిలో గంగా, గుజరాత్‌లో సబర్మతి, ఢిల్లీ యమున ఇలా అనేక నదులు ప్రక్షాళన చేసిన కేంద్రానికి అదే హైదరాబాద్‌లో మూసి ప్రక్షాళన ఎందుకు కనిపించడలేదన్నారు. మూసీ సుందరీకరణకు కేంద్రం నుంచి నిధులు రాకుండా, పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సహకారం లేకుండా నిలిచిపోతున్నాయంటే దానికి ప్రధాన కారణం కిషన్ రెడ్డి మాత్రమేనని రేవంత్ ఆరోపించారు. సిఎం హోదాలో ఉండి ఓ కేంద్రమంత్రిపై అందులోనూ ఇదే రాష్ట్రానికి చెందిన సినీయర్ బిజెపి నేతపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్‌లో మూసీ పరివాహక ప్రాంత ఓటర్ల ఓట్లతో గెలిచిన కిషన్ రెడ్డి అదే మూసీ అభివృద్ధిని ఎందుకు ఓర్వలేకపోతున్నారని నిప్పులు చెరిగారు రేవంత్. కేవలం ఆరోపణలు చేయడమే కాదు, అదే పార్టీకి చెందిన మంత్రులు చెప్పారని అనడం మరింత అగ్గి రాజేసింది.

## ఇరురాష్ట్రాల సీఈలు తేల్చుకోవాలి

హైదరాబాద్ ఫిబ్రవరి 24(నిఘా న్యూస్) కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్‌ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్‌ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ - జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ ఫిబ్రవరి 24(నిఘా న్యూస్) తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్?లు బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎంఐఎం నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్మగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి. ఐదు సీట్లలో ఒకటి జనసేన పార్టీకి ఇంతకు ముందే ఖరారు చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి, పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఈ ఎమ్మెల్సీ సీటును ప్రకటించారు. తర్వాత ఆయనను మంత్రి వర్గంలోకి కూడా తీసుకోనున్నారు. బీజేపీకి ఏమైనా ఎమ్మెల్సీ సీట్లను కేటాయిస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు.

# సొరంగంలోనికి ఆక్వా ఐ పరికరాన్ని పంపించిన నేవీ

**మొదటి పేజీ తరువాయి...**

సమీపంలో టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్‌తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా బోరింగ్ మెషిన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్‌కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హోల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హోల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే, ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు. శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం. శ్రీశైలం దగ్గర దోమలపెంటలో ఉన్న టన్నెల్ నిర్మాణానికి వాడుతున్న అర్ధచంద్రాకారంలో ఉన్న సిమెంట్ దిమ్మెలు ఇవే. వీటిని ఉపయోగించి సొరంగాన్ని వృత్తాకారంగా ఇలా పకడ్బందీగా నిర్మిస్తున్నారు. 10 మీటర్ల వ్యాసంతో ఉన్న టన్నెల్ నిర్మించాలంటే, ఈ కొండల్లోని శిలలను తవ్వాలి. ఇది మనుషులు చేసే పనికాదు. భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వాలి. అయితే ఇవి మార్కెట్లలో లభించేవి కావు. తవ్వాల్సిన టన్నెల్ కోసం, అక్కడి భూమి, శిలలు వంటి భౌగోళిక స్వరూపానికి తగ్గట్లుగా టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది. బోరింగ్ మెషీన్ ఇలా భారీ పైప్‌లా ఉంటుంది. ఇది కొండను తొలుస్తుంది. అతి భారీ నిర్మాణంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ బోరింగ్ మెషీన్ ముందున్న బ్లేడ్స్- బండరాళ్లు, మట్టిన తొలుచుకుంటూ ముందుకు వెళుతుంది. ప్రస్తుతం ఇన్‌లెట్ పాయింట్ నుంచి 14 కిలోమీటర్ల వరకు ఇలాంటి యంత్రమే తవ్వింది. ఈ బోరింగ్ మెషీన్ కొండను తొలుస్తున్న సమయంలో వచ్చే మట్టిపెళ్లలు, బండరాళ్లను ఇలాంటి కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తారు. మట్టిని బయటకు పంపించిన తర్వాత, టన్నెల్‌ని నిర్మించడానికి ప్రత్యేకంగా సిమెంట్ బ్లాక్స్‌ను తయారుచేస్తారు. ఆ సిమెంట్ బ్లాక్స్‌ను ఇలా టన్నెల్‌కు కవచంగా ఫిట్ చేస్తారు. తద్వారా భూ ఉపరితలం నుంచి వచ్చే ఒత్తిడిని ఈ సిమెంట్ బ్లాక్స్ తట్టుకునేలా నిర్మాణం సాగుతుంది. అలాగే భూమి పొరల నుంచి లీక్ అయ్యే నీటిని ఇవి అరికడతాయి. నీటి ఊట వల్ల ఈ సొరంగం దెబ్బతినకుండా ఈ సిమెంట్ బ్లాక్స్ రక్షణ కవచంగా నిలుస్తాయి. కాగా శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ టన్నెల్ తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. ఈ కెనాల్ పూర్తయితే నల్గొండ జిల్లాకు సాగు నీరు అందించవచ్చు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను కెనాల్ ద్వారా మళ్లించి నల్గొండకు తాగునీరు అందించడం ద్వారా ఆ జిల్లాలో నెలకొన్న ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలనేది ఆలోచన. ఈ ప్రాజెక్టు ప్రారంభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి. 2004లో 1925 కోట్ల అంచనాతో శ్రీకారం చుట్టగా 2007లో పనులు ప్రారంభమయ్యాయి. షెడ్యూల్ ప్రకారం నాలుగేళ్లలో పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా 4.15 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. 516 గ్రామాలకు సురక్షిత మంచి నీరు లభిస్తుంది. వాస్తవానికి నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కీలకమైంది 43.93 కిలోమీటర్ల సుదీర్ఘమైన టన్నెల్ మార్గం. ఇదే అత్యంత ముఖ్యమైంది. టన్నెల్ బోరింగ్ మిషన్ నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. 2 చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉన్నాయి. ఇప్పటి వరకూ శ్రీశైలం జలాశయం ఇన్‌లెట్ నుంచి 13.93 కిలోమీటర్లు పనులు పూర్తి కాగా అటు నుంచి అంటే మన్నెవారి పల్లె నుంచి 20.43 కిలోమీటర్లు పూర్తయింది. మధ్యలో 9.55 కిలోమీటర్ల టన్నెల్ తవ్వాల్సి ఉంటుంది.

# రేవంత్ పాలనలో ప్రభుత్వ ఉద్యోగుల మానసిక క్షోభ

**మొదటి పేజీ తరువాయి...**

ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండిరగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా 'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నారు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90 కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్‌గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండిరగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది. మీ సభలకు పెద్దమొత్తంలో తరలి రావాలని, కళాశాలలు మూసేసి, సిబ్బందిని తీసుకురావాలని, లేకుంటే ఇబ్బంది పడతారని ఆయా జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీ ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇప్పటికే తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్న కాలేజీ యాజమాన్యాలు, ఇప్పుడు మీ కార్యక్రమం కోసం బెదిరింపులు ఎదుర్కొంటుండటం దురదృష్టకరం అన్నారు. ఇది కాకుండా.. ఏప్రిల్, మే నెలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని మీరు కాలేజీ యాజమన్యాలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీ గ్గటెక్కడానికే,మీరు ఇలాంటి చర్యలకు పూనుకోవడం ముఖ్యమంత్రి పదవికి ఏ మాత్రం శోభను ఇవ్వదని గుర్తుంచుకోవాలి. మీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి. అదే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండిరగ్ డీఏలు, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఖఖీఅ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నా అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఆశ చూపి 14 నెలలుగా ఒక్కొక్కరికి రూ.56 వేలు బకాయిపడి యువతను దగా చేశారు. ఏమాత్రం నిజాయతీ ఉన్నా యుద్ధ ప్రాతిపదికన ఆ బకాయిలు విడుదల చేయాలి. నేడే రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును కాలేజీ యాజమాన్యాల ఖాతాల్లో జమ చేయాలి. ఇవన్నీ విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## అసెంబ్లీకి జగన్ హాజరైనా... గైర్హాజరు కిందే లెక్క

అమరావతి ఫిబ్రవరి 24(నిఘా న్యూస్): అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకుబడ్జెట్ సమావేశాలకు హాజరైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అసెంబ్లీ అధికారులు గట్టి ఝలక్ ఇచ్చారు. సోమవారం ఉదయం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మాత్రమే చేశారని ఉన్నతాధికారులు వెల్లడిరచారు. అంటే తొలి రోజు సోమవారం జరిగిన సెషన్ వర్కింగ్ డే కాదని అసెంబ్లీ ఉన్నతాధికారులు తేల్చి చెప్పారు. పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం సమావేశాల ప్రారంభానికి ముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం కస్టమరీ సెషన్ మాత్రమేనని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అయితే మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు సాంకేతికంగా ప్రారంభం కానున్నాయని వారు సోదాహరణగా వివరించారు. అసెంబ్లీ సమావేశాలంటే స్పీకర్ అధ్యక్షతన జరిగే సమావేశాన్నే వర్కింగ్ డేగా పిలుస్తారని వారు తెలిపారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సెషన్‌కు హాజరైన అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసినవి తాము పరిగణలోకి తీసుకోమని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అదీకాక రాజ్యాంగంలోని ఆర్టికల్ 101 క్లాజ్ 4లో వరుసగా 60 రోజులు సభ్యుడు సమావేశాలకు హాజరు కాకపోతే సీటు వేకెంట్ అంటూ డిక్లేర్ చేసే అధికారం స్పీకర్‌కు ఉందని ఈ సందర్భంగా అసెంబ్లీ ఉన్నతాధికారులు గుర్తు చేశారు. మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని వైసీపీ నిర్ణయించింది. దీంతో జగన్ మెడపై 60 రోజుల సభకు గైర్హాజర్ అనర్హత కత్తి వేలాడుతున్నట్లు అయింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగం ప్రారంభమైన కేవలం నిమిషాల వ్యవధిలోనే తాను అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. తనకు ప్రతిపక్ష హోదా కేటాయించని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయనతోపాటు మిగిలిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే సమావేశాలు ఈ రోజు అంటే ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమైనా సోమవారం కేవలం గవర్నర్ ప్రసంగం మాత్రమే జరిగిందని అసెంబ్లీ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. కానీ టెక్నికల్‌గా రేపు అంటే, మంగళవారం ప్రారంభమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ అసెంబ్లీని బాయ్ కాట్ చేసిన నేపథ్యంలో సోమవారం వైసీపీ సభ్యులు రికార్డులో చేసిన సంతకాలు పరిగణలోకి రావని వారు తెలిపారు. అలాంటి వేళ.. 60 రోజుల పాటు వైఎస్ జగన్‌కు అసెంబ్లీలో హాజరు లేకుంటే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వచ్చే అవకాశం లేకపోలేదని సుస్పష్టమవుతోంది. ఇక జగన్ పార్టీకి కేవలం 11 స్థానాలు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఆయన స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. అయితే సభలో మీ పార్టీకి సంఖ్య బలం లేకుంటే ఈ హోదా కేటాయించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

## ప్రతిపక్ష హోదా... ప్రజలు ఇస్తేనే వస్తుంది

అమరావతి ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): ఆరోగ్యం బాగా పోయినా గవర్నర్ సభకు వచ్చి ప్రసంగిస్తే వైసీపీ అడ్డుకోవాలనుకోవటం హేయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదు ప్రజలు ఇస్తేనే వస్తుందన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ నేతలు నినాదాలు చేస్తూ.. కాసేపటికి సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ సభలో వైసీపీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాల గురించి చెప్పారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పుకొచ్చారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైసీపీకి వచ్చేదన్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైసీపీ గుర్తించాలన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు అని. అది నిశ్చయం అయిపోయిందని స్పష్టం చేశారు. ఈ 5ఏళ్ళు ప్రతిపక్ష హోదా తమకు రాదని వైసీపి మానసికంగా ఫిక్స్ అయితే మంచిదని హితవుపలికారు. హోదా అనేది సీఎం , స్పీకర్ ఇచ్చేది కాదన్నారు. వైసీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. వైసీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమయం కేటాయించాలో కేటాయిస్తారని తెలిపారు. డిప్యూటీ సీఎంగా నేనేమీ బ్రేక్ చేయడం లేదు. ఉదయం గవర్నర్‌ను ఆహ్వానించే సమయంలో నన్ను పిలిచినా ప్రోటోకాల్ కాదని నేను సున్నితంగా తిరస్కరించా. ఓట్లు శాతం గురించి మాట్లాడే వైసీపీ నాయకులు జర్మనీకి వెళ్లిపోవచ్చు. మన దేశ నిబంధనల మేరకు వారికి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని స్పష్టం చేశారు. సనాతన ధర్మం కోసం తమిళనాడు ప్రభుత్వం కూడా పోరాడుతోందన్నారు. వక్స్ బోర్డు ఉన్నప్పుడు సనాతన ధర్మం బోర్డు ఉంటే తప్పా అని ప్రశ్నించారు. తన యూపీ పర్యటనపై వస్తున్న ఆరోపణలపై అంతగా స్పందించాల్సిన అవసరం లేదన్నారు. 'వెనక ఉండి మాట్లాడటం కాదు నేరుగా ముందుకు వచ్చి మాట్లాడాలి. నేనేంటో చూపిస్తా . రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అన్నిటికీ సిద్ధపడి రావాలని పవన్ పేర్కొన్నారు.

## కేసీఆర్ పిటిషన్.. మేడిగడ్డ అంశంపై తీర్పు రిజర్వు

**మొదటి పేజీ తరువాయి...**

రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు. కేసీఆర్ తరపు అడ్వకేట్. అయితే, కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# పట్టభద్రుల ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు



**పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ**

**సిద్దిపేట, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** ఈ నెల 27న జరుగు పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్. బి.అనురాధ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 40, లొకేషన్లు 23 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 27, లొకేషన్లు 27. మొత్తం పోలింగ్ స్టేషన్లు 67 అన్ని పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేయడం జరిగింది. పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగింది. రూట్ మొబైల్స్ 8, స్ట్రైకింగ్ ఫోర్స్ 24, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 3, ఎఫ్ఎస్టి విఎస్టి టీమ్స్ 45, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఏసీపీలు 3, సిఐలు10, ఎస్ఐలు 27, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 67, కానిస్టేబుళ్లు 312, మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 419 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, మరియు సిఐలు సర్కిల్ పరిధిలో ఏసీపీలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని కమిషనర్ తెలిపారు.

**163 బిఎన్ ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలు..**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు 27వ తేదీన ఉన్నందున, ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు గాను, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల చుట్టూ 163 బిఎన్ ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల చుట్టూ 163 సెక్షన్ అమలులో ఉంది. ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు. పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు ప్రదర్శించవద్దు. మైకులు లౌడ్ స్పీకర్లు వాడరాదు పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. పోలీస్ కమిషనర్ తెలిపారు. పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.



శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం హంస యాలి వాహన సేవ వాహనంపై స్వామి, అమ్మవారు మంగళ వాయిద్యాలతో మేల తాళాలతో నాలుగు మాడవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లోకేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ నారాయణ రజిని హరి తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):

## శ్రీవారికి తొలి పెళ్లి పత్రికను అందజేసిన ఎమ్మెల్యే గూడెం



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహం సందర్భంగా స్వామి వారి ఆలయంలో తొలి వివాహ పత్రికను అందించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి వెంకన్న ఆశీస్సులతో పటాన్చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ కొల్కురి రామచంద్రా రెడ్డి గూడెం సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి గోకవరం టౌన్ అధ్యక్షులుగా బడితబోయిన చిన్న



**గోకవరం, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** మండల కేంద్రమైన గోకవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులుగా వైసీపీ సీనియర్ నాయకులు బాడితబోయిన చిన్నాను నియమిస్తూ రాష్ట్ర మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తోట నరసింహం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గోకవరం టౌన్ అధ్యక్షులుగా నియమించిన మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తోట నరసింహం, వారి తనయులు యువ నాయకులు తోట రాంజీ లకు కృతజ్ఞతలు తెలుపుతూ నాకు అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పాటి రాంబాబు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి చిన్నబాబు, వైసీపీ లీగల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, గోకాడ చిట్టిబాబు, గుబ్బలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ నరాల శెట్టి నరసయ్య, వైసీపీ నాయకులు సమ్మెట నాని, బుల అబ్బులు, ఆలీషా, సత్యవతి, డి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ శివాలయంలో నేటి నుండి శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**చిలుకానగర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** చిలుకానగర్‌లో ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ గాయత్రీ మాత, ఆంజనేయస్వామి దేవాలయం (శివాలయంలో) ఈ నెల 25వ తేదీ మంగళవారం నుండి 28వ తేదీ శుక్రవారం వరకు మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ ఒక ట్రాక్టర్లు తెలిపారు. 25వ తేదీ మంగళవారం రాత్రి 07:00 గంటలకు ధ్వజారోహణం రాత్రి 7:30 ని?లకు నందివాహన సేవ, 26 వ బుధవారం మహాశివరాత్రి రోజున ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు రుద్రభిషేకము, రాత్రి 9 గంటలకులకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 10:30 ని?లకు శేషవాహన సేవ,రాత్రి 12 గంటలకు లింగోద్భవ వేత మహన్యస పూర్వక రుద్రాభిషేకం, 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు రథోత్సవము, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. 28వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు వసంతోత్సవం, రాత్రి 8గంటలకు ఉంజల సేవ, రాత్రి 10 గంటలకు ఏకాంత సేవ తదితర కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అ శివపార్వతుల ఆశీస్సులు పొందగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ విజ్ఞప్తి చేశారు.



సింగరేణి మండల డిప్యూటీ తహశీల్దార్‌గా ఆర్ కృష్ణయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సింగరేణి మండల కేంద్రంలో డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన లక్ష్మి ముదిగొండకు బదిలీ అయ్యారు.

– కారేపల్లి, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):

## ఆలపాటిని గెలిపించాలని హనుమంతు నాయక్ ప్రచారం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని న్యూ చిట్యాల గ్రామంలో తెదేపా నియోజకవర్గ ఎస్టీ కన్వీనర్ ఎన్.హనుమంతు నాయక్ సోమవారం కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకి ఓటు వేయమని ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. తమ అమూల్యమైన ఓటును ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫేక్ లాలు(ఎలక్ట్రిషన్)శశిధర్ నాయక్ హరీష్ నాయక్ నాగూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల భయం పోగొట్టేందుకు టాలెంట్ టెస్ట్‌లు

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్**



**ముస్తాబాద్, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులను ప్రిన్సిపాల్ రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించడం వలన చదువు పట్ల వారికున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఇష్టంగా చదవాలని అప్పుడే పోటీ పరీక్షలు రాసిన వచ్చే పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని సూచించారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని ఈ సంవత్సరం కూడా జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే విద్యార్థుల చదువులో కూడా దృష్టి పెడుతుందని తెలియజేశారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసి వారి భయాన్ని పోగొట్టి త్వరలో జరిగే పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకే ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, తెలుపుతూ పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయి మండల స్థాయి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.


# అన్నా క్యాంటీన్‌లో అన్నదానం

**ఈ వారం అన్నదాత టిడిపి నాయకులు దాసరి సీతా రామకృష్ణ**



**జగ్గంపేట, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం గోకవరం మండలం మాజీ ఎంపీపీ డి వి వి సూర్యనారాయణ భార్య దాసరి సీతారత్నం జ్ఞాపకార్థం కుమారుడు గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన గోకవరం మండలం టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్‌ను మారిశెట్టి భద్రం, దాసరి సీతారామకృష్ణ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా దాసరి సీతారామకృష్ణ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు మా ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు మలిరెడ్డి వెంకట శ్రీధర్ ( సిరి) తంటికొండ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విద్యా కమిటీ చైర్మన్ నాగం వెంకటపతి, యల్లమిల్లి సీఎం, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, కోడూరి రమేష్, ఎండి ఖాజా, మారిశెట్టి గంగ, రమణ, ఎలక్ట్రికల్ వర్క్ షాప్ శ్రీనివాస్, చిన్న, వెంకటేశ్వర రావు, ప్రేమ స్వరూప్ బుజ్జి, పుర్రె వీరబాబు, గుర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## భార్య భర్తల మెడపై కత్తి పెట్టి చోరీ..!



**హుజురాబాద్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** హుజురాబాద్లో భారీ చోరీ జరిగింది ప్రతాపవాడకు చెందిన రాఘవరెడ్డి ఇంట్లోకి ఆదివారం రాత్రి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న రాఘవరెడ్డి, అతని భార్య పై దాడి చేశారు. మెడపై కత్తులు పెట్టి బెదిరించి ఇంట్లో ఉన్న 70 తులాల బంగారు ఆభరణాలు, 8 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుల చరవాణిలను తీసుకెళ్లి బయటపడేశారు. విషయం తెలుసుకొని వచ్చిన రాఘవరెడ్డి కుటుంబీకులు వచ్చి గాయపడ్డ ఇద్దరిని చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ తిరుమల్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# సర్వ మండలంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**నారాయణపేట, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా నర్వ మండలం, పాతర్ చెడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో జాగ్రత్తగా ఉండాలని కొత్త వ్యక్తులు ఎవరైనా లిఫ్ట్ ఇస్తామని చెప్పిన వారి మాటలు వినొద్దని అలాగే ఏవైనా తినుబండారాలు ఇచ్చినా తీసుకోరాదని, వాటిలో మత్తు కలిపి ఇచ్చే అవకాశం ఉంటుందని కావున ప్రతి ఒక్కరు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పాఠశాలలో ఎవరైనా ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కి పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యార్థులు ఎవరైనా వేధింపులకు గురైతే షి టీమ్ పోలీసులకు సెల్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. అలాగే విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని సెల్ ఫోన్ లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డిపి లను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని కావున, అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రతగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. విద్యార్థులు ప్రతిరోజు క్రీడలు ఆడాలని క్రీడలు ఆడడం వలన శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని చదువుపై దృష్టి సారించగలుగుతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆటపై మక్కువ చూపాలని ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల ప్రజావాణికి ఫిర్యాదులు



**నారాయణపేట, ఫిబ్రవరి24 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సి ఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోను కారాదని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్ లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్ లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## శివాలయానికి లక్ష రూపాయల విరాళం



**గోకవరం, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** గోకవరం గ్రామ శివారులోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి శివాలయం అభివృద్ధి పనులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయం వద్ద అభివృద్ధి పనులకు ఐదు లక్షలు రూపాయలు విరాళం ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడత రెండు లక్షలు రూపాయలను ఈ నెల మొదటి వారంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశామని, మరలా మరో లక్ష రూపాయలు విరాళాన్ని ఆదివారం రాత్రి తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. మొత్తం ఆలయ అభివృద్ధి కోసం మూడు లక్షలు రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు, ఆలయాల అభివృద్ధికి, నిరుపేదల సంక్షేమానికి, ప్రజల కష్టాలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయలోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, గణేష్, నరేష్, ప్రభా, శివాలయం ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ బాటలో యువత పయనించాలి



**ఇల్లందు, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్)ద:** ఇల్లందు పట్టణంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ పలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య,ధర్మ గురువు బోజు మహారాజ్, మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. సేవాలాల్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రతి ఏడాది నిర్వహించుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రేమ్చంద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, డి.ఎస్.పి చంద్రభాను, తాసిల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎంపీ శబరి



శ్రీశైలం, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): నల్లమల అరణ్యంలో సుమారు 40 కిలోమీటర్ల దూరం కాలినడకన సోమవారం ఉదయం శ్రీశైలం చేరుకున్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం మీదుగా అభయారణ్యంలో పాదయాత్రతో బైర్లూటి, నాగలూటి, నెక్కంటి పెచ్చెరువు భీముని కొలను కైలాస ద్వారం మీదుగా రెండు రోజుల పాదయాత్రతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలం చేరుకొని ముందుగా సాక్షి గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం పలికి శేష వస్త్రంతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం అందించారు. ఎంపీ వెంట దేవస్థానం పిఆర్ఓ శ్రీనివాసరావు, ఎంపీ బైరెడ్డి శబరి చెల్లెలు బైరెడ్డి శర్వాణి, తదితర కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సుద్దాల



రామడుగు, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోడిమ్యాల రాజేశం కుమారుడు ధర్మేందర్ వివాహానికి సోమవారం మాజీ మంత్రి సుద్దాల దేవయ్య హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట అమీరిశెట్టి సుధాకర్, మామిడి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ముత్తంగిలో మల్లికార్జున స్వామి, బీరప్ప జాతర



పటాన్‌చెరు, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ముత్తంగి గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి, బీరప్ప స్వామి వార్ల ఆలయ జాతర మహోత్సవంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. వారితో పాటు భారతి నగర్ కార్పొరేటర్ సింధు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో పట్టభద్రుల సన్నాహక సమావేశం

**పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్**





రామచంద్రాపురం, ఫిబ్రవరి24 (నిఘా న్యూస్): మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రామచంద్రాపురం సితార గ్రాండ్ హోటల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్షరెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శివాంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తోంది. పట్టభద్రుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వమే సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తోంది. అందుకే పట్టభద్రుల మెరుగైన భవిష్యత్తు కోసం, వారి హక్కులను కాపాడేందుకు, ఉత్తమ నాయకత్వాన్ని అందించేందుకు డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం అవసరం. ప్రతి పట్టభద్రుడు ఈ ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకుని, కాంగ్రెస్ అభ్యర్థిని విజయపథంలో నిలపాలని కోరారు.

## త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం

**జీవితాంతం గుర్తుండి పోయే దివ్యక్షణం : సతీష్ రెడ్డి**



కాప్రా, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): లోక కళ్యాణార్థం స్నేహితులతో కలిసి ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా -2025లో భాగమవడం, ఆధ్యాత్మికతను అనుభవించడం నిజంగా అద్భుతమని సాయిమల అయ్యప్ప దేవాలయం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి అన్నారు. కాప్రా నుండి ప్రయోగరాజ్ కుంభమేళా లో మిత్రులతో కలిసి పాల్గొని త్రివేణి సంఘంలో పవిత్ర స్నానం చేశారు. వారణాసి కాశి దర్శనాలు సంపూర్ణంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేగళ్ళ సతీష్ రెడ్డి, భార్గవ చారి, గడ్డం శ్రీను, పంతులు నరసింహ, హరినాథ్ రెడ్డి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# టీమ్ స్పిరిట్‌తో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ బుద్ధ ప్రకాష్**

కరీంనగర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): మెదక్, నిజామాబాద్, కరీంనగర్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సహా 15 జిల్లాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ ఎన్నికల పరిశీలకులు బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ ఉన్న అన్ని జిల్లాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ మొదలు. తుది ఫలితాలు వెల్లడి వరకు అందుబాటులో ఉంటూ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ రోజున అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ హాజరు అయిన రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆయన దృష్టికి పలు వివరాలు తీసుకుని వచ్చారు. 15 జిల్లాల పరిధిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సుల రిసెప్షన్ కేంద్రం కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ కి పంపించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా పోలైన ఓట్ల బ్యాలెట్ బాక్సులను కూడా కరీంనగర్ లోని కౌంటింగ్ కేంద్రానికి తరలిస్తామని అన్నారు. జిల్లాల వారీగా, గ్రాడ్యుయేట్, టీచర్స్ వారీగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, బ్యాలెట్ బాక్సులు సంబంధిత కౌంటర్లలో స్వీకరిస్తామని పేర్కొన్నారు.



ప్రతి పోలింగ్ స్టేషన్‌కి సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్ లో సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో కౌంటింగ్ సెంటర్ సిద్ధం చేశామని, సుమారు 23 టేబుల్ లలో గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ప్రత్యేక బాక్సులను తయారు చేయించామని, ఇదివరకే రెండు దఫాలుగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని అన్నారు. ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నందు అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

# సదాశివపేటలో మున్సిపల్ ఇంజనీర్ మొద్దు నిద్ర వీడాలి

**త్రాగేమంచినీరు పైపు ల్లో పసువు రంగు నీరు**

**సిపిఎం ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్**

సంగారెడ్డి, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్): సదాశివపేట మున్సిపాలిటీ లో గడిచిన వారం రోజుల నుండి నల్లాల ద్వారా కలుషిత నీరు వస్తున్న సంబంధిత అధికారులు ఘడా నిద్రలో ఉన్నారని ఏరియా సి పి ఎం కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. పేట సి పి ఎం కార్యాలయం ఆయన మాట్లాడారు. పట్టణంలో నల్లలద్వారా వచ్చే నీరు పూర్తిగా కాలుషితంగా పచ్చని కలర్ తో వాటర్ వస్తున్నావని తెలిపారు.కలుషితమై త్రాగి ప్రజలు అనేక రోగాల భారిన పడుతున్నారన్నారు.కలుషిత వాటర్ ప్రజలు ఎలా తాగుతారని ప్రశ్నించారు. నిత్యం త్రాగడానికి మంచి నీల్లు లేక ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్సిపల్ ఇంజనీర్ ఉన్నా లేనట్టే, నిర్లక్ష్యంతో విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమేపరిశుధ్యమైన మంచినీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు నల్ల నల్లాల ద్వారా నీరు కలుషితమే వస్తున్నాయన్నారు. కలుషిత నీటిను ప్రజలు ఏ విధంగా తాగుతారో మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలి అన్నారు. అధికారులు మాత్రాన నిమ్మకు నీరెత్తినట్టు వివరించడం సిగ్గుచేటు అన్నారు. పట్టణంలో ప్రజలు ఎక్కువ మంది




నల్లాల ద్వారా వచ్చి నీటిని తాగుతారని అన్నారు. కలుషిత నీరు త్రాగి అనేక రోగాలతో అసుపత్రుల పాలవు తున్నారన్నారు. మున్సిపల్ ఇంజనీర్ మొద్దు నిద్రను విడాలన్నారు.ప్రజలు మంచినీటిని కొనుక్కొని త్రాగడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుంది అన్నారు. పట్టణంలో కొన్ని బస్తీలలో పేద ప్రజలు ఇప్పటికీ ఇంకా ఈ కాలుష్యపు నీటిని తాగుతున్నారని అన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు త్రాగడానికి మంచినీటిని సరఫరా చేయాలని, లేని ఎడల ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ భూషణం ఎంబి ఖయ్యూం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పోచారంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**శ్రీ స్పటిక లింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు**

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పోచారం గ్రామంలో కొలువైన శ్రీ స్పటిక లింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను సోమవారం ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం పోచారం న్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ స్పటిక లింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలను ప్రారంభోత్సవం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని వారి వారి కుటుంబ సభ్యులకు అందరికీ శ్రీ స్పటిక లింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను ఆయన తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులందరూ ఉపవాస దీక్షలో ఉంటారు గనుక స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు చూడాలని ఆయన సూచించారు. పవిత్రమైన మహా శివరాత్రి ఉత్సవాలు ప్రతి శివాలయంలో ఘనంగా పూజలు జరుపుకుంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన బంధోబస్తును ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసుల పైన ఉందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు మందాడి సురేందర్



రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ననావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్మోహన్ రెడ్డి, ఆకిటి బాల్, నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, అంజిరెడ్డిని గెలిపించాలి

- **పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి**
- **ప్రచారంలో బిజెపి నేతలు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర**



కరీంనగర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం లోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్రలు సోమవారం రోజున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులు, టీచర్స్ లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు, టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని, అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితిని కొనితెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. నిరుద్యోగ పట్టభద్రులకు ప్రతినెల రూ.4 వేలు ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని, నేడు14 నెలల కాలమైనా ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగి 54 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఇక ఉద్యోగులు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని పరిస్థితిలో ఉన్నారని, టీచర్స్ అనేక సమస్యలు ఇబ్బందులతో బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి హామీ తో నిరుద్యోగ పట్టబద్రుల ఓట్లు దండుకొని మోసం చేసిన కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల కోసం కొట్లాడింది, ముఖ్యంగా 317 జీవో కు వ్యతిరేకంగా ఉద్యమించింది, కేవలం బిజెపియే నని ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసన మండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్ , నాయకులు కొత్తూరి శ్రీనివాస్, జంగాపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని నిరుద్యోగ ఐకాస పిలుపు




తూప్రాన్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతు ప్రకటించిన పట్టభద్రులు మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎలక్షన్ లో భాగంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్టం కడదామని నిరుద్యోగ వైకాస తరపున జోగినాథ్ యాదవ్, బాలసాయి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వికాస నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో పారిశ్రామికవేత్తలకు సమాజ సేవకులకు జరుగుతున్న ఎలక్షన్ లుగా అభివర్ణించారు. ప్రస్తుతం పోటీలో ఉన్న మూడు పార్టీల అభ్యర్థులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ పోటీలో ఉన్న విషయం తెలిసిందే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి నిరుద్యోగుల కృషి వెలకట్టలేనిది. కావున పార్టీ నిరుద్యోగులకు అండగా ఉండటంతో నిరుద్యోగులంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. కావున కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి నిరుద్యోగ సంఘాలన్నీ మద్దతు నిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యార్థులు సమస్యల పరిష్కారానికై రోడ్ ఎక్కిన దాఖలాలు ఎన్నో ఉన్నప్పటికీ ఏ ఒక్కరోజు విద్యార్థుల పక్షాన నిలబడలేదు జాబ్ క్యాలెండర్ విషయంలో నిరుద్యోగుల డిమాండ్ల పైన మద్దతు ఎక్కడా తెలుపలేదు. అలాంటి వ్యక్తిని, అభ్యర్థిగా ఎలా గెలిపిద్దామని పట్టభద్రులు ఆలోచించాలని తెలిపారు.

## యూత్ కు అన్ని రంగాల్లో పదవులు, నామినేటడ్ పోస్టులు

**కేఎల్ఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న యువ నాయకులు**



మహేశ్వరం, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్): యువజన కాంగ్రెస్ నేతలకు పార్టీ పదవులతో పాటు నామినేటడ్ పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ సహా మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి. యువజన కాంగ్రెస్ నేతలకు పదవుల్లో కోటా ఇచ్చే విధంగా కృషి చేయాలని కిచ్చెన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదవులు ఆశించే యువకులు ప్రజా సేవ చేసి సేవకుడుగా నాయకులు మారాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో కోటా ప్రకారం యూత్ కు అన్ని రంగాల్లో పదవులు, నామినేటడ్ పోస్టులు ఇచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు కేఎల్ఆర్. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు యువరక్తం ఎక్కించాలన్నదే అగ్రనేతల లక్ష్యమని తెలిపారు. సమాజ సేవ చేసేందుకు నేటి యువత ముందుండాలని కిచ్చెన్న కోరారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అన్ని సామాజిక సమీకరణలు పాటించి పదవులు ఇస్తుందన్న లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువా కప్పి సన్మానించిన కేఎల్ఆర్. యూత్ కాంగ్రెస్ కందుకూర్ అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, మహేశ్వరం మండల అధ్యక్షులు గొల్లూరి రాజు, బాలాపూర్ మండలం అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, సరూర్ నగర్ మండలం అధ్యక్షులు యూనస్ సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్‌కు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**కమిషనర్ వెంకట్రామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న షర్ఫుద్దీన్ హామేద్**



పహాడీషరీఫ్, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్): వచ్చేనెల మార్చి 2 నుంచి ప్రారంభమయ్యే రంజాన్ పండగకి జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో మసీదుల వద్ద, కాలనీ బస్తీలను పారిశుధ్య పనులు నిర్వహించాలని జల్పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి కమిషనర్ వెంకట్రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్య నిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్ హామేద్, మైనారిటీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్ మాట్లాడుతూ రంజాన్ కు కాలనీ, బస్తీల్లో స్ట్రీట్ లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, మురుగు నీరు రహదారిపై పారకుండా ఎప్పటికప్పుడు మ్యాన్ హోళ్లను శుభ్రం చేయించాలన్నారు. మసీదుల వద్ద క్లీన్ చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి రంజాన్ మాసంలో ప్రత్యేక నిధులు కేటాయించి మసీదులు, ఈద్గాల వద్ద ఏర్పాట్లు చేయించే వారున్నారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ పార్టీలు పేద ముస్లిం సోదరులకు రంజాన్ ముబారక్ కానుక గా దుస్తులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమన్ని విస్మరించిందని అన్నారు .కొద్దీ రోజుల్లో రంజాన్ మాసం ప్రారంభం కాబోతున్నది ప్రభుత్వం తరపున ఎలాంటి ఏర్పాట్లు చేపట్టలేదని విమర్శించారు. ఈ రంజాన్ మాసంలో కూడా ముస్లింలకు రంజాన్ ముబారక్ కానుకలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ అఫ్జల్, మన్సూర్ అలీ , అబ్బాస్, ఆరిఫ్ అలీ, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన డి.జోయల్ డేవిస్.**

– హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):



# వాల్టా చట్టానికి తూట్లు






- అంబర్ పేట, హిమాయత్ నగర్ పరిధిలో ఆక్రమ బోర్లు
- రెవెన్యూ,జలమండలి అనుమతి లేకుండా యదేచ్ఛగా పెద్ద సైజు బోర్లు
- చర్యలకు వెనకాడుతున్న అధికార యంత్రాంగం

**అంబర్‌పేట, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):** అంబర్‌పేట, హిమాయత్ నగర్ రెవెన్యూ మండలాల పరిధిలోని పలు ప్రాంతాల్లో కొంతమంది వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా పెద్ద సైజు బోర్లను వేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా కొత్తగా భవనాలను నిర్మిస్తున్న వారు అనుమతులు లేకుండా బోర్లను ఇష్టానుసారం వేస్తున్నారు. నిబంధన ప్రకారం రెవెన్యూ, జలమండలి శాఖల నుండి అనుమతి తీసుకుని నాలుగున్నర అంగుళాల బోర్లను వేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ మండలాల పరిధిలో కొందరు అనుమతి లేకుండానే ఆరున్నర అంగుళాల పెద్ద సైజు బోర్లను వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుత వేసవి కాలంలో రెవెన్యూ, జలమండలి శాఖ నుండి బోర్లు వేసేందుకు సైతం అనుమతి లభించదు. అయినప్పటికీ కొంతమంది భవన యజమానులు ఆదివారం, సెలవు రోజుల్లో కార్యాలయాలు పనిచేయని దినాల్లో అనుమతి లేకుండా తమ ఇండ్ల వద్ద పెద్ద సైజు బోర్లను వేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని వారంటున్నారు. ఈ పెద్ద సైజు బోర్లు వేయడం వలన గతంలో వేసిన బోర్ల నుండి నీరు రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవికాలం నీటి ఎద్దడితో బాధపడుతున్న సమయంలో ఆక్రమ బోర్ల కారణంగా భూగర్భ జలాలు అడుగంటి తాము మరిన్ని ఇబ్బందులు పడాల్సి పేర్కొంటున్నారు. ఆదివారం సెలవు రోజుల్లో ఆక్రమ బోర్లు వేసే వారిపై తాము రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని, అధికారులు వెంటనే వచ్చి ఆక్రమ బోర్లను అడ్డుకుంటున్నారని స్థానికులు తెలిపారు.

కానీ దీనిపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోకపోవడంతో చాలా ప్రాంతాల్లో సెలవు దినాల్లో అనుమతులు లేకుండా ఆక్రమ బోర్లను వేస్తూనే ఉన్నారని వారు ఆరోపిస్తున్నారు. రాజకీయ అండదండలతో ఈ ప్రాంతాల్లో ఆక్రమంగా బోర్లు వేస్తున్నారని, ఈ క్రమంలో బోర్లను అడ్డుకునేందుకు వచ్చే అధికారులపై ఒత్తిడి పెరుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. తాజాగా ఈనెల 23లో తేదీ ఆదివారం సెలవు దినం రోజు బాగ్ అంబర్ పేట్ శారదా నగర్ లో దివ్యాంజలి స్కూల్ సమీపంలో నివసించి ఓ పార్టీ నాయకుడు అనుమతి లేకుండా తన ఇంట్లో ముందు నడిరోడ్డుపై బోర్ వేసినట్లు అక్కడి స్థానికులు తెలిపారు. ఈ విషయమై తాము రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసినట్లు వారు చెప్పారు. ఇప్పటికైనా హైదరాబాద్ జిల్లా రెవెన్యూ శాఖ, జలమండలి ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా బోర్లను వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అంబర్ పేట్ డివిజన్ మున్సిపల్ కాలనీలో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించారు. రోడ్ ప్యాచ్ వర్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, స్థానిక బస్తీ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు సతీష్ గౌడ్,యూసుఫ్ బాబా, స్థానిక బస్తీ ప్రజలు రహీం, శుకూర్,సురేష్,నదీమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

– అంబర్ పేట, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):

## డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**సైనిక్ పురి ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** హిల్ టాప్ కాలనీ సైనిక్ పురిలో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో డెంటల్ హాస్పిటల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నల్ల రాధ కృష్ణ , డాక్టర్ రాహుల్ రెడ్డి, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబవుతున్న వీరన్న గుట్ట



**అంబర్‌పేట, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గోల్నాక వీరన్న గుట్ట శివాలయాన్ని ఆలయ నిర్వాహకులు అందంగా ముస్తాబు చేశారు. పురాతన ఈ శివాలయానికి రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా శివరాత్రి రోజు దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది దేవాలయం చుట్టూ కలక్కుండా చలవ పందిర్లు వేస్తున్నారు. అలాగే భక్తులు శివలింగాన్ని దర్శించుకున్నందుకు వీలుగా క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమనబోయిన నర్సింగ్ రావు యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు జట్టకృష్ణ, బొమ్మరాజు ఈశ్వర్ రావు, కాపర వేణి శ్రీనివాస్,ఎం రాము లా ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్‌కు అవకాశం కల్పించాలి



**బాలాపూర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** ప్రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి యూత్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం, పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన గారి లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెఎల్ఆర్ సానుకూలంగా స్పందిస్తూ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది సీఎం రేవంత్ రెడ్డి, అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొయపల్లి గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కందుకూరు అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మహేశ్వరం అధ్యక్షులు గొల్లూరి రాజు, బాలాపూర్ మండల అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, సరూర్ నగర్ అధ్యక్షులు యూనస్ తదితరులు పాల్గొన్నారు

## కీసరలో శివ భక్తులకు పాలు పండ్లు పంపిణీ

### శివరాత్రికి సోలిస్ హాస్పిటల్ సేవలు

**కీసర, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన సోలిస్ హాస్పిటల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నందనంపాటి రామాంజనేయులు (రాము) గత ఏడు సంవత్సరాల నుండి శివరాత్రి పర్వదినాన కీసర గుట్టకు వచ్చే లక్షలాది భక్తులకు లీటర్ల పాలు, పండ్లు, మంచినీరు, డ్రై ఫ్రూట్స్, మెడికల్ సేవలు అందిస్తున్నారు. ఈ సంవత్సరం ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ శర్మ, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన కీసర గుట్టకు వచ్చే భక్తులకు సేవలు అందించాలని చైర్మన్ రాము నిర్ణయించారు. కావున భక్తులందరూ కీసరగుట్ట రామ లింగేశ్వర స్వామిని దర్శించుకుని, మాచే ఏర్పాటు చేసిన ఆతిథ్యం స్వీకరించవలసిందిగా సంస్థ యాజమాన్యం ఆంజనేయులు



## ముగిసిన 'కళాభావన ఆలోచనల కళ' కార్యశాల



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ లో 'కళా భావన ఆలోచనల కళ' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన రెండు రోజుల కార్యశాల విజయవంతంగా ముగిసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు రమ్య గీతిక, ఏ.సంకీర్తన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, ప్రభావవంతమైన ఆలోచనల అభివృద్ధిపై అవగాహనను మరింతగా పెంచడానికి రూపొందించినట్టు వారు తెలిపారు.

ప్రముఖ ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్, నాగపూర్ లోని ప్రియదర్శిని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆర్చిటెక్చర్ అండ్ డిజైన్ స్టడీస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిశాంత్ హెచ్ మనాపురే ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారన్నారు. ఆర్కిటెక్చరల్ ప్రాజెక్టులపై అవగాహన ఏర్పరచడానికి, వాటిని విజయవంతంగా పూర్తిచేయడానికి శక్తివంతమైన సాధనంగా 'ఉన్నతంగా ఆలోచించడం' ప్రాముఖ్యతను ప్రొఫెసర్ మనాపురే తొలి రోజు కార్యశాలలో నొక్కి చెప్పినట్టు తెలిపారు. కమ్యూనికేషన్ కళను మెరుగు పరచడంపై దృష్టి సారించి, విద్యార్థులు తమ ఆలోచనలను సమర్థవంతంగా తెలియ జేయడానికి వీలు కల్పించిందన్నారు.

ఇక రెండవ రోజు, థీసిస్ విద్యార్థుల కోసం రూపొందించిన ఇంటెన్సివ్, యాక్టివిటీ-ఆధారిత సెషన్ అని, ఇందులో ముఖాముఖి చర్చలు నిర్వహించినట్టు తెలియజేశారు. అస్పష్ట ఆలోచనలను ప్రభావవంతమైన భావనలుగా మార్చడంలో ఇది విద్యార్థులకు ఉపకరించిందన్నారు. ఈ ముఖాముఖి విధానం లోతైన అవగాహనను, అర్థవంతమైన మార్పిడిని పెంపొందించిందని, ఇందులో పాల్గొన్న వారందరి ఆసక్తిని రెట్టింపు చేసినట్టు తెలిపారు.

ఈ కార్యశాల ఒక పరివర్తనాత్మక అభ్యాస అనుభవంగా నిరూపితమైందని, విద్యార్థులను విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలు, ఉచ్చారణలో స్పష్టత, వారి సృజనాత్మక దృక్పథాలను ఆచరణలోకి తీసుకురావడానికి ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం చేసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కీసర జాతర కవరేజీని అడ్డుకుంటున్న డి పి ఆర్ ఓ..!

- విలేకరులకు పాసులు ఇవ్వడంలో నిర్లక్ష్యం
- పాసులు కొద్దిగానే ఉన్నాయని మళ్లీ దరఖాస్తు చేసుకుంటామని డిపిఆర్ఓ వివరణ



**కీసర, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** ప్రతి ఏటా జరిగే మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి సంవత్సరము మీడియా మిత్రులకు పాసులు ఇవ్వడం వార్త కవరేజ్ కోసం ఇచ్చే మీడియాకు డిపిఆర్ఓ ఇబ్బందులు పెడుతున్నారని పలు మీడియా సంస్థల రిపోర్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు, ఏర్పాట్ల విషయమై ప్రతిరోజూ జరిగే కార్యక్రమాల విషయాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి నిరంతరం కృషి చేసే మీడియా సంస్థలకు పాసులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డిపిఆర్ఓ పై చర్యలు ఉండవా అంటూ మీడియా రిపోర్టర్లు ఆరోపించారు. ప్రతిక్షణం ప్రజాహితం కోరే మీడియా మిత్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న డిపిఆర్ఓ, రోజుల తరబడి కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్నారని పలు మీడియా రిపోర్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పత్రిక విలేఖరికి ఒక డ్యూటీ పాసు ఇవ్వడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తూ, ఒక ఛానల్ కి పని చేసే డ్యూటీ రిపోర్టర్ కి ఒక పాసు యాంకర్ కి ఒక పాసు కెమెరా మాన్ కి ఒక పాసు ఇవ్వవలసి ఉండగా రిపోర్టర్ కి ఇవ్వడం, కారు పాసులు ఇవ్వకపోవడం కెమెరా మాన్‌కి యాంకర్‌కి ఇవ్వకపోవడం ఇలా పలు విధాల డిపిఆర్ఓ మీడియా సంస్థలను ఇబ్బంది పెడుతున్నారని, స్థానిక రిపోర్టర్లు ఆరోపిస్తున్నారు. దీనిపై డిపిఆర్ఓ వివరణ కోరగా మాకు తగినన్ని పాసులు కేటాయించలేదని మరల అర్జీ పెట్టుకుంటామని నిర్లక్ష్య ధోరణితో సమాధానం ఇచ్చారు.

## పొదుపు సంఘాలతో సంతోషకరమైన జీవనం



### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** పొదుపు సంఘాలు కాపాడుకుంటే బ్యాంకు రుణాలు చెల్లించడం తోపాటు కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం సింగారంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ నారాయణపేట జిల్లా మహిళా సంఘాల సిఆర్పి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సంఘాలు పొదుపు అలవర్చుకొని సంఘాలను విస్తరించుకోవాలన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాలు బలోపేతం కావాలని తెలిపారు. భూత్పూర్ గ్రామ సంఘంలో 16 సంవత్సరాలుగా శకుంతల పనిచేస్తూ కూడా పనిచేసే పొదుపు కట్టిస్తున్నదని తెలిపారు. బయట వ్యక్తులకు ఐదు రూపాయలు వడ్డీకి డబ్బులు ఇస్తూ సంఘాన్ని అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. సిఆర్పిలు కొత్త సంఘాలను తయారు చేయాలన్నారు.ప్రతి ఒక్కరికి ఐదు సంఘాలు బాధ్యత ఉంటుందని క్యాలెండర్ ప్రకారం నడుచుకోవాలన్నారు. కర్ణాటక శివారు గ్రామాలైన గురజాలలో భాషా సమస్య ఉందని సంఘాలు బాగా నడిపిన రికార్డులు రాయలేని పరిస్థితిలో ఉంటారని సిఆర్పిలు కలెక్టర్కు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ సిఆర్పిలు బుక్ కీపర్లు తెలుగులో రాయించడానికి తగిన తర్ఫీదు ఇవ్వాలన్నారు. పొదుపు చేస్తారు కానీ రాయడం రాదని వారికి తెలుగు పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిఆర్పిలపై ఉందని తెలిపారు. ఎల్లంపల్లి గ్రామ సంఘంలో ఒక రూపాయి కూడా లేదని అట్టి వాటిపై పరిశీలించాలన్నారు. మరో సిఆర్పి బాబమ్మ మాట్లాడుతూ భాష సమస్య ఉందనీ అట్టి సమస్యను అధిగమిస్తామని తెలిపారు. ఇంకా అనేక సమస్యలపై సీఆర్పీలు వారి సమస్యలు వివరించారు. ఈ సమావేశంలో డి. ఆర్. డి. ఓ. మొఘులాప్ప,అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి




**చిలుకానగర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** సమ్మర్ యాక్షన్ పనుల నేపథ్యంలో ఈ నెల 25వ తేదీ మంగళవారం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పద్మావతి కాలనీ బాలాజీ హిల్స్ వెస్ట్ బాలాజీ హిల్స్ ఈస్ట్ బాలాజీ హిల్స్ స్వరూప్ నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ చిలుకా నగర్ ఏ.ఈ. వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మక్తల్‌లో ముమ్మరంగా వాహన తనిఖీలు



**నారాయణపేట, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండు ఎక్స్ రోడ్ ప్రధాన రహదారిపై ఏఎస్ఐ శంకరయ్య ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకరయ్య మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వివాహనాలు నడపరాదు, మైనర్ డ్రైవింగ్ చేయరాదని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

## దేరంగుల సాయి జ్ఞాపకార్థం స్టీల్ ప్లేట్స్ పంపిణీ



**ఇల్లందు, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల బిఆర్ఎస్ నాయకులు దేరంగుల పోషం పెద్ద కుమారుడు దేరంగుల సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా. వారి జ్ఞాపకార్థం తన కుమార్తె మాధురి ప్రియ, స్థానిక సంజయ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో మరియు అంగనవాడి స్కూల్లో స్టీల్ ప్లేట్లను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తన సోదరుడు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జైలు పాలైన్ భార్యను వేధించిన భర్త




**మద్దూర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** మద్యానికి బానిసయ్యి భార్యను వేధించిన కేసులో భర్త జెయిలు పాలయ్యాడు. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు మండలంలోని హన్మ నాయక్ తండాకు చెందిన భాస్కర్ నాయక్ గత కొద్ది రోజులుగా తాగుడుకు బానిసై ఎలాంటి పని చేయకుండా తన భార్య దేవీ భాయిని అదనపు కట్నం తీసుకురావాలని మానసికంగా వేధిస్తున్నాడు.ఈ నెల 28 న మళ్ళీ తాగి కట్టెతో కొట్టడంతో ఆమె కుడి చేతికి, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యాయి. అగ్రహించిన ఆమె పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది.ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై కోస్గి కోర్టు లో హాజరు పరిచాడు.మెజిస్ట్రేట్ 12 రోజులు జెయిలు శిక్ష విదిస్తూ తీర్పు ఇచ్చారు. కాగా వీరికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారని పోలీసులు తెలిపారు.

## ఆన్ లైన్ బెట్టింగులతో జీవితాలు నాశనం

### పుంగనూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసులుజి



**పలమనేరు, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** ఉన్నతమైన విద్యను అభ్యసించి ప్రతి ఒక్కరు ఉన్నతమైన స్థాయిలో ఉండాలని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుంగనూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ సిఐ శ్రీనివాసులు అవగాహన కల్పించారు. స్థానిక బాయ్స్ గవర్నమెంట్ హై స్కూల్ నందు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ యువత ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు ఆకర్షితులై పెట్టుబడులు పెట్టి నష్టపోయి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టి తమ జీవితాల్ని కాక తమ కుటుంబ జీవితాల్ని కూడా బలి తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. పాఠశాలలో డ్రాప్స్ చాలా ఉన్నదని ఎవరు కూడా డ్రాప్స్ కాకుండా ప్రతి ఒక్కరు చదువుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ డిస్టిక్ ఉమెన్ వింగ్ సెక్రటరీ సల్మాను ఆయన అభినందించారు. అనంతరం ఎన్ హెచ్‌ఆర్‌సిసిఎఫ్ చైర్మన్ మాదేశ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న క్రైమ్ రేట్ ను తగ్గించడానికి తమ సంస్థ నిత్యం ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, పాఠశాల హెచ్ఎం వసుంధర, నేషనల్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, పలమనేరు నియోజకవర్గం మీడియా ఆఫీసర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పాకాలలో అక్రమ లేఅవుట్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**చంద్రగిరి, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం హసన్ పురం చెందిన పటాన్ మస్తాన్ భాష సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను కలిసి సాగు వ్యవసాయ భూములను అప్రూవల్ లేకుండా ప్లాట్లు వేసి అమ్ముతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.అదేవిధంగా దామలచెరువు,పాకాల,మొగరాల తదితర పంచాయతీలో వ్యాపారస్తుల వలన ప్లాట్లు కొన్న వారందరూ అప్రూవల్ లేక చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని కలెక్టర్ కి వివరించారు.వీటిపై సానుకూలంగా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ చిరంజీవికి ఘన సన్మానం



**పెబ్బేరు, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల కేంద్రంలోని రంగాపురం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ మందడి చిరంజీవినీ సోమవారం వనపర్తి ఎల్ఐసి ఆఫీసులో వనపర్తి బ్రాంచ్ మేనేజర్ వినోద్,డెవలప్మెంట్ ఆఫీసర్ శ్యాంబాబు, హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, లియాపి యూనియన్ ఉపాధ్యక్షులు ఎండి కతాల్ మియ్యా, సీనియర్ ఏజెంట్ కృష్ణయ్య ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్ మందడి చిరంజీవి మాట్లాడుతూ ఎల్ఐసిలో గత 15సంవత్సరాలుగా చేసిన సేవలకు గాను ఈ అవకాశం దక్కిందని అన్నారు.ఎన్నో పాలసీల ద్వారా ప్రజలకు మంచి అవకాశాలను కల్పించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సన్మానంతో నా బాధ్యత మరింత పెరిగిందని కొత్త కొత్త పాలసీల ద్వారా ప్రజలకు వివరించి సంస్థను మరింత ముందుకు తీసుకెళ్ల డానికి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన వివరించారు.

## ఇల్లందులో 420 ఆటోలకు కొత్త స్టిక్కరింగ్



**ఇల్లందు, ఫిబ్రవరి 24( నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను,సిఐ బత్తుల సత్యనారాయణ, ఇల్లందు పట్టణ పోలీసులు వారి ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని 420 ఆటోలకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్త స్టిక్కరింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ కు కొత్త నెంబర్ తో పాటు డ్రైవర్, ఓనర్ వివరములు బండి నెంబర్ తో పాటు అన్ని నోట్ చేయడం జరిగిందని అన్నారు. వారికి ప్రతి అడ్డా నుండి సీరియల్ ఇవ్వడం జరుగుతుందని. అలానే ఆటో కి ఇచ్చిన కొత్త నెంబర్ జిల్లాలో ఎక్కడ తిరిగినా ఈ నెంబర్ ను సులభంగా గుర్తించేందుకు వీలుంటుంది. కావున ప్రతి ఒక్క ఆటో డ్రైవరు కొత్త స్టిక్కర్ ను ధరించవలెను అని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి ర్యాండమైజేషన్



**విశాఖపట్నం, ఫిబ్రవరి24 (నిఘా న్యూస్):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సోమవారం రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయింది. జిల్లాలోని 13పోలింగ్ కేంద్రాలకు గాను పి ఓ,ఏపీవో,ఓపిఓ లను కేటాయిస్తూ విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ నిర్ణయం తీసుకున్నారు. కలెక్టరేట్ లోని ఎన్ ఐ సి కేంద్రం నుంచి ఆన్లైన్ ప్రక్రియ ద్వారా 13 పిఓ లను 13 ఏపీఓ లను 26 మంది ఒపిఓలను సోమవారం కేటాయించారు.

## మృతుడి కుటుంబానికి పదివేల సాయం




**వలిగొండ, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అర్రుర్ గ్రామంలో పోలేపాక ఎట్టయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మల నరసయ్య సేవా సమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల సత్యనారాయణ తుమ్మల సంతోష్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్, ఆవుల అంజయ్య, సుక్క రామచంద్రయ్య, సుంకి ఆనంద్, నరసింహ, బోగారం ఎల్లయ్య, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## వైకాపా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా వి.రామిరెడ్డి

**బెల్లంకొండ, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామానికి చెందిన వీరభద్రుని రామిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం సంబంధిత వివిధ అనుబంధ విభాగాల

# మహాశివరాత్రికి బిరంగూడ ఆలయం ముస్తాబు

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** సృష్టి స్థితి లయకారుడు, అభిషేక ప్రియుడు, అర్థనారీశ్వరుడు, బోళా శంకరుడు ఇలా ఎన్నో నామాలతో పాటు భ్రమరాంభిక మల్లికార్జున స్వామి నామం ఎంతో ప్రసిద్ధి. శ్రీశైలం భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయం తర్వాత అంతటి ప్రసక్తి కలిగి భక్తుల పాలిట కొంగుబంగారంలా మారింది బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి దేవస్థానం. ఇక్కడ కొలువైన మల్లికార్జునుడు సాక్షాత్తు శ్రీశైలం మల్లికార్జునితో సమానమని, శ్రీశైలం వెళ్లలేని భక్తులకు ఇక్కడే దర్శనమివ్వడంతో నిత్యం వేలాది మంది భక్తులతో కిటకిటలాడుతోంది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లతో ముస్తాబవుతోంది. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం మండలం బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం మహా శివరాత్రి ఉత్సవాలకు సకల హంగులతో ఏర్పాట్లకు సిద్ధమవుతోంది. జిల్లా ప్రజలతో పాటు చుట్టు పక్కల రాష్ట్రాల ప్రజలు సైతం ఇక్కడకు వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.



### ఆలయ చరిత్ర..

శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం ఆరవ శతాబ్దానికి చెందినదిగా చరిత్ర చెబుతోంది. బాదామి చాళుక్య, రాష్ట్ర కూటములు, కళ్యాణి చాళుక్యులు, కాకతీయుల రాజుల కాలములో ఈ ఆలయం గొప్ప పుణ్యక్షేత్రంగా విరాజిల్లింది. భృగుమహర్షి ఈ ప్రదేశంలో తపస్సు చేశారని, తన తపస్సుకు మెచ్చి శివపార్వతులు ప్రత్యక్షమై దర్శనమివ్వడంతో శివుని అనుమతితో ఈ గుట్టపై భృగుమహర్షి చతురస్త్రాకారంలో ఉన్న పెద్ద శివలింగాన్ని ప్రతిష్టించారు. శివలింగం వెనుక వైపునే భ్రమరాంబిక అమ్మవారు కొలువై భ్రమరాంబిక మల్లికార్జున స్వామి గా భక్తులకు దర్శనమిస్తూ కోరిన వారికి కొంగు బంగారంగా నిలిచారు. బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానానికి ఆనుకుని ఉన్న ఒక సొరంగం శ్రీశైలం భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయం వరకు ఉన్నట్లు పూర్వీకులు చెబుతుంటారు. ఇక్కడి ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు, పూజలు చేస్తే శ్రీశైలంలోని ఆ స్వామికి చేసినట్లుగా ఇక్కడి భక్తులు భావిస్తుంటారు. ఈ ఆలయానికి ఐదంతస్తుల రాజ గోపురం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయం ప్రాంగణంలో నవగ్రహాలు, కాల బైరవ స్వామి, వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి కాళ్ల కింద శనీశ్వరుని రూపం కొలువై దర్శనమిస్తాయి. ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. 6 నుంచి 7 లక్షల మంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకోనున్నట్లు ఆలయ కమిటీ నూతన చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు.

## శివదీక్ష స్వాములను సన్మానించిన మాజీ కార్పొరేటర్



**బాలాపూర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ కమలనెహ్రూ నగర్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణంలో శ్రీ ప్రస్పన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర 41 రోజుల బ్రహ్మ చర్య శివ దీక్షలు పూర్తి చేసుకొని జ్యోతిర్ముడి కొట్టుకొని, శివ స్వాములు జ్యోతిర్లింగం శ్రీశైల క్షేత్రం మూల విరాట్టు శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జున స్వామి దర్శనార్థం బయలుదేరుతున్న శివదీక్ష స్వాములను మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అక్కడే శివ స్వాములు నిర్వహించిన శ్రీ మల్లీకార్జున స్వామి వారి జ్యోతిర్లింగ పడిపూజలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ గడ్డమీదీ రేఖ లక్ష్మణ్ ముదిరాజ్ దంపతులు, తెలంగాణ ఉద్యమకారుడు,కాంటెస్టెడ్ కార్పోరేటర్ బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్, జిల్లెలగూడ శ్రీ మత్స్యవేంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ డైరెక్టర్ సీనియర్ శివ గురుస్వామి బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్ , జిల్లెలగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అలగోని కూమార్ ముదిరాజ్, శివ దీక్షా గురుస్వాములు మేకల కృష్ణ ముదిరాజ్, దారుణ శివ శంకర్ నేత , శ్రీరాముల చంద్రయ్య ముదిరాజ్, వనం సాయికిరణ్ ముదిరాజ్, వత్తేవర్ శంకర్ నాయక్, శ్రీరాముల వెంకటేష్ ముదిరాజ్, ఏర్పుల శివ ముదిరాజ్, స్థానిక నాయకులు మెరుగు ముత్తయ్య ముదిరాజ్, రాధాకృష్ణ ముదిరాజ్, మొండి మల్లేష్, శివ దీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లు



**కర్మన్‌ఘాట్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానములో జరుపుకునే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లుగా ఆలయ ఈవో ఎన్ లావణ్య తెలిపారు. ఆలయంలో ప్రతిష్టించిన మూడు శివాలయాలలో ఉదయం 6.00 గం.ల నుండి ప్రత్యేక రుద్రాభిషేకములు, అర్చనలు, ఉ.8.00 గం.లకు రుద్ర హెూమము, సా. 7.00 గం.లకు పల్లకి సేవ, రాత్రి 10.30 ని.లకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, 12.00 గం.లకు లింగోద్భవ కాల ప్రత్యేక అభిషేకము, రా.1.30 ని లకు శ్రీ శివ పార్వతుల కళ్యాణోత్సవము నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లతో పాటు దేవస్థానానికి విద్యుత్, పూల అలంకరణ, భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయంలో విక్రయిస్తున్న పులిహోర, లడ్డూ, వడ లను అందుబాటులో ఉంచుతున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థము తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజ రామయ్యర్ ఆదేశాల మేరకు భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కోసం చలువ పందిర్లు సమకూర్చమని, భక్తులు సజావుగా దర్శనములు, అభిషేకములు నిర్వహించుకొనుటకు ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాటు, మంచినీరు, మజ్జిగ, పండ్లు, ఉచిత ప్రసాదము వితరణకు ఏర్పాట్లు చేసినట్లుగా తెలిపారు. భక్తుల తాకిడి ఎక్కువ ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, ఆలయ పరిసరాల పరిశుభ్రతకు సంబంధిత శాఖ అధికారులను కోరినట్లుగా తెలిపారు. భక్తులు ఇబ్బందులకు గురి కాకుండా సదుపాయాలను వినియోగించుకొని సహకరించాలని ఈఓ కోరారు.

## ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** ఆరోగ్య పరిరక్షణను అనుసరించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్ వెల్లడించారు. ఆధునికయుగంలో జీవన అలవాట్లలో మార్పులు జరుగుతున్నాయి. కావున జీవనశైలి మార్చుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి కృషి చేయాలన్నారు. నగరంలోని అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి, డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేసుకుని, డాక్టర్లు సూచించిన మాత్రలు, ఔషధాలు వినియోగించుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. బేకరీఫుడ్, జంక్ ఫుడ్ ఆహారాన్ని నిషేధించడమే శ్రేయస్కరమని హితవు పలికారు. పోషక విలువలు కలిగిన ఆహారం, సమయానుసారంగా, సమతుల్యంగా భుజించడం అలవాటుగా చేసుకోవాలని కోరారు. సరైన సమయంలో నిద్రించడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటాడని వెల్లడించారు. నిత్యం వ్యాయామం చేయాలని అన్నారు. పైన సూచించిన ఆరోగ్య అంశాలతో పాటు, ఒత్తిడి లేకుండా జీవించడం అలవర్చుకోవాలని హితవు పలికారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని ప్రజలు విస్మరించకూడదని గుర్తు చేశారు. ఆరోగ్య నియమావళిని పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## గ్రాడ్యుయేట్ల మేనిఫెస్టోను అమలు చేద్దాం

### కాంగ్రెస్ ఇంచార్జ్ వెలిచాలను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు రూపొందించిన గ్రాడ్యుయేట్ మేనిఫెస్టోలో మంచి విజన్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్లో సోమవారం సాయంత్రం పట్టభద్రుల సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను స్వయంగా రూపొందించిన గ్రాడ్యుయేట్ మేనిఫెస్టో బుక్ లెట్‌ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో బుక్ లెట్‌ను ముఖ్యమంత్రి ఆసక్తిగా చదివారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో చాలా బాగుంది. మంచి విజన్‌తో రూపొందించారు. పట్టభద్రుల ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ మ్యానిఫెస్టో ఒక రోడ్డుమ్యాప్‌ల ఉపయోగపడుతుందనీ వెలిచాల రాజేందర్ రావును ప్రశంసించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. రాజేందర్ రావు రాజకీయాల్లో వినూత్నమైన, నూతన ఒరవడిని సృష్టించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మేనిఫెస్టోలో రూపొందించిన అంశాలను తమ ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని రాజేందర్రావుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో రూపొందించిన ప్రతి అంశం పట్టభద్రులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో వాటన్నింటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తను స్వయంగా రూపొందించిన పట్టభద్రుల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చదివారని పేర్కొన్నారు. ఇందులో మంచి విజన్ ఉంది వీటిపై అధ్యయనం చేసి అమలు చేసే విషయం పరిశీలిస్తామని పేర్కొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి తన మేనిఫెస్టోను గుర్తించి అభినందించడం గర్వంగా ఉందని రాజేందర్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపులో తన పాత్ర ప్రముఖంగా ఉండేందుకే మేనిఫెస్టోను రూపొందించానని తెలిపారు. ఈ మేనిఫెస్టో కాపీని ప్రతి పట్టభద్రుడికి అందించేలా ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో రూపొందించిన అంశాలపై పట్టబద్రులు ఆసక్తి చూపిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలనే ఆలోచనలో పట్టభద్రులు ఉన్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి సీతక్క, ఎమ్మెల్యేలు నాయకులందరికీ మేనిఫెస్టో కాపీలను అందజేశానని రాజేందర్ రావు తెలిపారు.



తెలంగాణ రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు లక్ష నమోదు చేసి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు,ఖైరతాబాద్ జిల్లా శంభుల ఉషశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబాను సన్మానించారు.

– అంబర్‌పేట, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):



గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆయన జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చేనగారి లక్ష్మారెడ్డిని తుక్కుగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

– బాలాపూర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):

## ఎమ్మెల్సీగా ఆలపాటి రాజాను గెలిపించాలి

### గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి



**బెల్లంకొండ, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):** మండలం కేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్‌హై స్కూల్ నందు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ మెజార్టీతో గెలిపించాలని గుంటూరు మార్కెట్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి పిలుపునిచ్చారు. గ్రామంలోని పట్టభద్రులను గ్రాడ్యుయేట్లను ఓట్లు అభ్యర్థించారు. గ్రామంలో ఓట్ల ఉన్న ప్రతి వ్యక్తిని కలసి మొదటి ప్రాధాన్యత (1) అంకెపై తమ ఓటు వేసి ఆలపాటిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుంటూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి పి ఎస్ కె మస్తాన్ షరీఫ్ ,గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం, స్కూల్ చైర్మన్ కొండవీటి రబ్బానీ,మండల తెలుగు యువత సలాం, మండల నాయకులు అక్కల వెంకటరామిరెడ్డి, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందాంబ సమేత

### వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి 29 వార్షిక కళ్యాణ మహెూత్సవం గ్రామస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని వన్నయపాలెం గ్రామం వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం వద్ద 29 వ వార్షిక కళ్యాణ మహెూత్సవం సోమవారం నిర్వహించారు. ఆలయ వేద పండితులు మంత్రోచ్ఛారణతో సుప్రభాత సేవ, నవగ్రహ రుద్ర హెూమం, గ్రామ పాడిపంట, శిశు సమృద్ధి కోసం హెూమం, గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం భక్తులు కన్నుల విందుగా తిలకించారు.మహా నివేదన మంత్ర పుష్పంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ కళ్యాణ మహెూత్సవంలో గ్రామ పెద్దలు,ప్రజల సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించి గ్రామస్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి ఆలయంలో భజనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ గెలుపు కోసం ప్రజా సంఘాల ప్రచారం



**మొవ్వ, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం నరసన్న పాలెం గ్రామంలో పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావుకు ఓటు వేయాలని కోరుతూ మొవ్వ మండలం సిఐటియు కార్యదర్శి కే రాజశేఖర్ కోరారు. కేవస్ లక్ష్మణ్ రావు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజల సమస్యలపై శాసనమండలిలో పోరాడుతూన వ్యక్తి కె.యస్. లక్ష్మణ్ రావు అని అన్నారు కెయస్ లక్ష్మణ్ రావుకి ఓటు వేసి విజయాన్ని చేకూర్చాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.



## మహిళా సంఘాల బలోపేతం కోసం ఇన్నోవేషన్ పార్క్

### నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టరు మను చౌదరి

**సిద్దిపేట/కోహెడ, ఫిబ్రవరి24 (నిఘా న్యూస్):** కోహెడ మండలంలోని సముద్రాల గ్రామ రైతు వేదికకు సమీపంలో సుమారు 11 ఎకరాల విస్తీర్ణంలో హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటు కోసం ముందస్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హైదరాబాదు లోని ఐటీ హబ్ కొన్ని స్టార్టప్ కంపెనీలు హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్కులో పలు యూనిట్లను ఇక్కడ స్థాపించి స్థానిక ఎస్‌హెచ్‌జి మహిళలకి ఉపాధి అందించనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ నిర్మాణ పనులు ఐటీ హబ్ ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ వారి అధ్వర్యంలో అతి త్వరలో నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఈ పార్క్ లో జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్, పేపర్ ప్లేట్స్, ప్లాస్టిక్ వేస్ట్ తో టైల్స్ ఇటుకల తయారీ, ప్లాస్టిక్ రహిత వాటర్ బాటిల్ తయారీ ఇతరత్రా పరిశ్రమలు నెలకొల్పి స్థానిక ఎస్ ఎచ్ జి మహిళలకి ఉపాధి అందించడంతో పాటు తయారి వస్తువులకు మార్కెట్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పార్క్ కోసం విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళిక రూపొందించి కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ ఏఈ కి తెలిపారు. నీటి కోసం బోరు బావులు తవ్వించాలని నీటి పడని ఎడల మిషన్ భగీరథ పైప్ లైన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కాగానే భూమి పూజ చేసి పార్క్ పనులు మొదలు పెట్టాలని సూచించారు. భూ సమస్యలు ఎదురైతే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, అడిషనల్ డిఅర్డిఓ మదుసుదన్, ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ ప్రతినిధి అక్షయ్, తహశీల్దార్ సురేఖ, ఆర్ఐ. సురేందర్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని రైతుల పాదయాత్ర

### తహసిల్దార్‌కు మెమోరాండం అందజేత



**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి అనాజ్ పూర్ గ్రామంలోని సర్వే నెం. 274,275,276,277,278,281 సీలింగ్ భూమిలో 125 మందికి 125 ఎకరాలు 1991 సంవత్సరంలో పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని కోరుతూ రైతులు , సిపిఎం నాయకులు సోమవారం అనాజ్ పూర్ గ్రామం నుండి అబ్దుల్లాపూర్ మెట్టు తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, ధర్నా చేసి తహసిల్దార్ సుదర్శన్ రెడ్డికి మేమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ ధరణి వచ్చిన తర్వాత కొత్త పాస్ బుక్కులు ఇవ్వకుండా ఆన్లైన్లో నుండి కూడా తొలగించారని ఈ గ్రామంలో ఫిలిం సిటీ, సంఘీ పరిశ్రమలు ఉండడం వల్ల ఎన్నటికైనా ఈ ప్రభుత్వం వారికి అప్పజెప్పడం కోసం ఎదురు చూస్తున్నట్టుగా ఉందని అన్నారు. అనాజ్ పూర్ రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇచ్చేంతవరకు ఎర్రజెండా అండగా ఉంటుందని ప్రభుత్వ స్పందించి వెంటనే వారికి పట్టా పాస్బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి ఈ. నరసింహ, మండలం సభ్యులు ముత్యాలు శీను, వర్గాల బాలరాజ్, గుండె శివ, ఏం. లింగస్వామి, రైతులు మహేష్ , రవి, బిక్షపతి,రాములు, శ్రీనివాస్ వంద మంది రైతులు పాల్గొన్నారు. చట్ట ప్రకారం న్యాయం చేస్తామని తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారని వారు తెలిపారు.

## నీరు లేక ఎండిన హరితహారం మొక్కలు



**నారాయణపేట, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్)ద:** నారాయణపేట మండల కేంద్రంలోని నారాయణపేట నుంచి మక్తల్‌కు వెళ్లే రోడ్డు ఇరువైపున మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నాటిన హరితహారం మొక్కలు మీరు అందక ఎండిపోయాయి. కొన్ని మొక్కలు కాలి బూడిది అయినాయి. ఇప్పటికన్నా సంబంధించిన అధికారి ఉన్న మొక్కలను జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉందని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# మాటిచ్చి మరచిన ముఖ్యమంత్రి రేవంత్

- అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి
- ఖమ్మం కలెక్టరేట్ ప్రజావాణిలో బాధితుల వినతి



**ఖమ్మం, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని, అగ్రిగోల్డ్ సంస్థల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మెకల శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ 1996లో ప్రారంభించబడిందని, అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు వుంటాయని నమ్మించి, డిపాజిట్లు పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు ఐదు వేల కోట్ల రూపాయలు వసూలు చేసి కంపెనీలను ప్రారంభించారని, ఆ డబ్బులతో స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేతులు ఎత్తివేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజిమెంట్‌ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నదని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంత మంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన నగదు ఐదు వందల కోట్ల రూపాయల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటాయని వారన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి పది సంవత్సరాలు అవుతున్నా బాధితులకు న్యాయం జరగలేదని, ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడంతో అగ్రిగోల్డ్ సమస్యపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆ దిశగా నేటి వరకు ఎలాంటి చర్యలు చెపట్టలేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, మునగంటి వీర బ్రహ్మాచారి, తేనే వెంకయ్య, మోటపోతుల శ్రీరాములు, లక్ష్మి, రమేష్, హేమ, అనసూర్య, పరిమళ, విజయ, క్రిష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ గాడ్గేకు భారత రత్న ప్రకటించాలి

- స్వచ్ఛ భారత్‌కు సంత్ గాడ్గే బాబాగా నామకరణం చేయాలి
- ఆర్ఆర్ పిఎస్ అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే డిమాండ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** సంత్ గాడ్గే బాబాకు భారతరత్న అవార్డును ప్రకటించి స్వచ్ఛభారత్ కార్యక్రమానికి సంత్ గాడ్గే బాబా కార్యక్రమంగా నామకరణం చేయాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ బీసీ సాధికారత కార్యాల యంలో ఆల్ ఇండియా దోభి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చల్లా వీరేషం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుకలి శంకర్ అధ్యక్షతన జరిగిన స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా 149 వ జయంతి కార్యక్రమానికి అతిథిగా హాజరైన మహాత్మా జనాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా మహరాజ్ మహారాష్ట్రలోని అమరావతి జిల్లా షేన్ గావ్ గ్రామంలో 1876 సంవత్సరం ఫిబ్రవరి 23న జన్మించి తన జీవితకాలం మొత్తం చీపురు చేతబట్టి మురికి వాడలను శుభ్రపరిచిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు.గాడ్గే ఒక సాధువు మాత్రమే కాదని,ఒక సంఘ సంస్కర్త అని ఆరోజుల్లో ఆయన పరిశుభ్రత గురించి బోధిస్తూ, తాను వెళ్ళిన ప్రతి గ్రామంలో చీపురుతో మురికి వాడలు శుభ్రం చేసేవారని తెలిపారు.గాడ్గే ప్రజల నుండి విరాళాలు సేకరించి ఆ సొమ్ముతో పాఠశాలలు, వైద్యశాలలు, సత్రాలు నిర్మించి సామాజిక దురాచారాల్ని,అంధ విశ్వాసాలను ఖండిస్తూ మద్య పానం,జంతు బలి నిరసించే వారని,మానవ సేవను బోధించి తాను ఆచరించి చూపేవారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో భీమనపెల్లి విటోభ,రిటైర్డ్ ఆర్డిఓ సూర్యనారాయణ నాయి, మున్నూరు కాపు సంఘం రామ్ నర్సయ్య,ఏపి బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కన్వీనర్ కేటిగుంట్ల సుబ్బా రాయుడు, మహబూబ్ నగర్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇటికల బండలయ్య, రజక సంఘం మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గా రాణి,మేఘన, ఆత్మూరి సంజీవ్ రాజ్, బీసీ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, మహమ్మద్ అన్వర్, శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గోన్నారు.

# కల్లపేల్లి గ్రామంలో ఇసుక రవాణ దారుల లీలలు

- రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు తరలుతున్న ఒర్రెల ఇసుక
- ఇసుక అక్రమ రవాణను ఆరికట్టాలని రైతుల విజ్ఞప్తి



**బెజ్జంకి, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):** మండలంలో గత కొన్ని ఏళ్లుగా సాగిన అక్రమ ఇసుక రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేశారు.దీంతో దిక్కుతోచని స్థితిలో అక్రమ ఇసుక రవాణదారులు అడ్డదారులు వెతుక్కుం టున్నారు. గాగీల్లపూర్, తోటపల్లి, దేవక్కపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో మోయ తుమ్మెద వాగు విస్తరించి ఉంది. గత కొన్నేండ్లుగా ఇసుక మాఫీయదారులు మోయతుమ్మెద వాగు ఇసుకను ఇష్టారీతిన తోడుకుని అక్రమ నిల్వలు ఏర్పాటు చేసి రాత్రింబవళ్ళు ఇతర ప్రాంతాలకు తరలించి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టారు. కాలక్రమేనా వాగు పరిసర ప్రాంతాల చుట్టూ భూగర్భ జలాలు అడుగంటి పంటలు పండని పరిస్థితి నెలకొనడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఎట్టకేలకు అధికారులు మోయ తుమ్మెద వాగు ఇసుకను అక్రమంగా తరలించకుండా తవ్వకాలు చేపట్టడంతో చిన్న చిన్న ఒర్రెలలో ఇసుకను సైతం తోడేస్తున్నారు.వాగు ఇసుక తరలిఅంచకుండా అడ్డుకట్ట వేయడంతో ఇసుక మాఫిదారులు ఒర్రెలను సైతం వదలకుండా ఇసుకను రాత్రిళ్లు తరలిస్తున్నారు.

మండలంలోని కల్లేపెల్లి,గూడెం గ్రామ శివారులో విస్తరించి ఉన్న ఒర్రెలోని ఇసుకను ఇసుక మాఫీయదారులు రైతుల పొలాల్లో అక్రమ ఇసుక నిల్వలు ఏర్పాటు చేస్తున్నారు.రాత్రి వేళల్లో నిల్వ చేసిన అక్రమ ఇసుకను చిన్నచిన్న వాహనాలతో సిద్దిపేట వంటి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన మండలంలో ఇసుక మాఫీయకు అడ్డుకట్ట వేయడం సవాలుగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక మాఫియాను అరికట్టాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

భూమి కోతకు గురై భూగర్భ జలాలు అడుగంట్టుతున్నాయి. ఒర్రెలోని ఇసుకను మాఫీయదారులు మా పంట పోలాల్లో అక్రమంగా నిల్వలు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒర్రెలోని ఇసుకను తోడెయ్యడం వల్ల పంట భూములు కోతకురై భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.అధికారులు విచారణ చేపట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి మా పంట భూములు కోతకు గురవ్వకుండా పరి రక్షించాలి.



## రంజాన్ ఉపవాస దీక్షల క్యాలెండర్ ఆవిష్కరణ

**రామచంద్రాపురం ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కలిసి రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఈ పవిత్ర మాసం అందరికీ శాంతి, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

## దాడికి పాల్పడిన ఎస్సైని సస్పెండ్ చేయాలి

- నిరు పేదపై పోలీసుల దాడిని ఖండించిన నేతలు
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం
- కొడంగల్ నియోజక వర్గ ముదిరాజ్ సంఘం నేతల డిమాండ్




**మద్దూర్, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** పిర్యాదు రాకుండానే ఓ నిరుపేదను విచక్షణా రహితంగా కొట్టిన ఎస్సై, సీ ఐ, లను వెంటనే సస్పెండ్ చెయ్యాలని కొడంగల్ నియోజక వర్గ ముదిరాజ్ సంఘం నేతలు డిమాండ్ చేశారు.ఈ నెల 17 న కొత్తపల్లి మండలం లోని అల్లీపూర్ గ్రామానికి చెందిన కావలి ఎల్లప్ప అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ గా చేసిన మూడు నెలల జీతం డబ్బులను అడిగితే మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి పోలీస్ లతో కొట్టించిన వార్త వైరల్ అయ్యి జిల్లా లోని పలు ప్రజా సంఘాలు నేతలు,పార్టీల నేతలు పరామర్శించిన నేపథ్యంలో సోమవారం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నేతలు కోట్ల మహిపాల్, నెల్లి రాములు, సిపిరి వెంకటయ్య, ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ నెల 17 న జరిగిన సంఘటన పై ఎస్సై, సీఐల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆఫీసర్ల ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు.సీ ఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో ఎం జరుగుతుందో తెలుసుకోలేనంత బిజీగా ఉన్నారా, బీదల పొట్ట తిప్పలు వారి సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. అక్రమంగా కొట్టించిన మాజీ సర్పంచ్ పై వెంటనే అట్టెంప్ట్ మర్డర్ 307 కింద కేసు నమోదు చేసి రెండు పోలీస్ స్టేషన్లకు తిప్పి ఆకారణంగా కొట్టిన ఎస్సై, సిఐ లపై జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ స్పందించ కుంటే ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో మద్దూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. వారికి మండల బీజేపీ ప్రెసిడెంట్ శంకర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వల్లివేడు విలేజ్ అసిస్టెంట్‌పై శాఖ పరమైన చర్యలు

### జిల్లా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ మనోహర్ బాబు



**చంద్రగిరి, ఫిబ్రవరి 24(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు పంచాయతీ వల్లివేడు విలేజ్ అగ్రికల్చర్ గోపాలకృష్ణపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ మనోహర్ బాబు సోమవారం పేర్కొన్నారు. ఆదివారం ప్రచురించబడిన "ఎవరి మాట వినని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ" పై చర్యలు తీసుకోండి అనే కథనంపై స్పందించిన అధికారులు. విధి నిర్వహణలో అలసత్వం వహించడం, రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన తీరుపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఏ.డి.ఏ అధికారి తెలిపారు. ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా పథకాల పట్ల అవగాహన కల్పించి, రైతులు పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని జిల్లా అధికారి పేర్కొన్నారు. ఇలాంటివి సంఘటనలు ఎక్కడైనా పునరావతం అయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పదవ తరగతి...

# ఆ తరువాత విద్యార్థుల పయనం ఎటువైపు..!

- విద్యార్థులకు మార్గదర్శనం చేయాలని కలెక్టర్ ఆదేశం
- కూకట్ పల్లి ఎల్లమ్మ బండ జడ్పీ పాఠశాలను తనిఖీ





**శామీర్‌పేట, ఫిబ్రవరి 24 (నిఘా న్యూస్):** పదవ తరగతి తరువాత ఏ దిశగా వెళ్లాలనే అంశాంపై విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యేలా మార్గనిర్దేశం చేసి వారి భవిష్యత్తుకు చేయుతనందించేలా అన్ని పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు. సోమవారం కూకట్ పల్లి మండలంలోని ఎల్లమ్మబండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భగా కలెక్టరు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి తరువాత ఏ కోర్సు తీసుకోవాలి అనే అంశం పై వారికి క్షుణ్ణంగా అర్థమయ్యేలా దిశ నిర్దేశం చేయాలని అన్ని పాఠశాలలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మంచి కోర్సులను ఎంచుకొని మంచి భవిష్యత్తులు ఏర్పాటు చేసుకునేలా చూడాలని కలెక్టరు తెలిపారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు తెలిపారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు విద్యకై అవసరమైన సలహాలను కలెక్టరు విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. సిలబస్ పూర్తైందా అని, రివిజన్ ఎలా జరుగు తుందని, స్కూల్లో వసతులు ఏలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందజేసే ఎఫ్ ఎల్ ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా, పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ల్యాబును కలెక్టరు ప్రారంభించారు. ప్రతి విద్యార్థి 20 నిమిషాల నిడివితో పాఠలు వినాలని తప్పనిసరిగా నాలుగు రోజులు హాజరయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్యాంప్రకాష్, తహసీల్దారు స్వామి, డిఈఓ విజయ కుమారి, పాఠశాల హెడ్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com